ప్రజాశక్తి

గురువారం 25 ఏప్రిల్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ప్రజాసమస్యలపై కొరవడిన హామీలు

పల్నాడు జిల్లాలో పూర్తి కాని వరికపూడిశెల

- రాజకీయ విమర్శలకు ప్రాధాన్యత
- టిడిపి,వైసిపి ప్రచారంలో ప్రస్తావనకు నోచుకోని సమస్యల పరిష్కారం
- పల్నాడు అభివృద్ధిపై దృష్టిసారించని నేతలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు స్థానికంగా ఆయా నియోజకవర్గాలలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై స్పష్టమైన హామీలు ఇవ్వలేకపోతున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గాల వారీగా కనీసం ఒక మేనిఫెస్టో రూపకల్పనపై ఒకరిద్దరు తప్ప చాలామంది అభ్యర్థులు ఇప్పటి వరకు దృష్టి సారించడంలేదు. రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన వారు, నియోజకవర్గం మారిన వారు స్థానికంగా ఉన్న సమస్యలపై నియోజకవర్గం నేతల నుంచి తెలుసుకుని వాటిని ముక్తసరిగా ప్రస్తావిస్తున్నారు. సీనియర్లు సైతం కీలక సమస్యలను తమ ప్రచారంలో ప్రస్తావించడం లేదు. నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు గత ఐదేళ్లుగా తాను ప్రతిపాదించిన పనుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను ప్రస్తావిస్తున్నారు. గురజాల, వినుకొండ టిడిపి అభ్యర్థులు పల్నాడు జిల్లా సమస్యలపై మేనిఫెస్టో రూపొందించి పలు హామీలు ఇచ్చారు. మిగతా వారు ఎక్కువగా తమ ప్రత్యర్థులపై విమర్శలకు ప్రాధాన్యత ఇవ్వడం, తమ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రస్తావించడం పరిపాటిగా మారింది. టిడిపి అభ్యర్థులు ఆ పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను వల్లె వేస్తున్నారు. అంతేగాని నియోజకవర్గాల వారీగా గత కొన్ని ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అంశాల జోలికి వెళ్లడం లేదు. గుంటూరులో భూగర్భ డ్రైనేజి పనులు ఐదేళ్లక్రితం నిలిచిపోయాయి. ఇంతవరకు ఏపార్టీ అభ్యర్థులు ఈ అంశాన్ని ప్రస్తావించడం లేదు. గుంటూరులో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం ఆర్‌యూబి, ఆర్‌ఓబిల అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండగా ఈ అంశాలను గుంటూరు ఎంపి అభ్యర్థి పెమ్మసాని పలు సందర్భాలల్లో ప్రస్తావిస్తున్నారు. పల్నాడు జిల్లాలో తాగునీరు, సాగునీరు, విద్య వైద్య సౌకర్యాలు, రహదారులు, విద్య, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై చర్చ జరగడం లేదు. పరస్పర రాజకీయ విమర్శలు, పార్టీ మేనిఫెస్టోలు తప్ప స్థానికంగా పల్నాడు సమస్యలపై తమ ప్రసంగాల్లో ప్రాధాన్యత ఇవ్వడం లేదు. వైసిపి అభ్యర్థులు అయితే టిడిపి ప్రభుత్వ విధానాలను, చంద్రబాబు నాయుడ్ని విమర్శించడం, నవరత్నాల గురించి వివరిస్తున్నారు. టిడిపి అభ్యర్థులయితే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తున్నారు. సిఎం జగన్‌పై విమర్శలు చేయడం పరిపాటిగా మారింది. నర్సరావుపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని నర్సరావుపేట, గురజాల, వినుకొండ, మాచర్ల, చిలకలూరిపేట, సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లోని అనేక గ్రామాలకు ఇప్పటికీ తాగునీటి సమస్య వెంటాడుతుంది. జిల్లాలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే నర్సరావుపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని గ్రామాలు బాగా వెనుకబడి ఉన్నాయి. జిల్లాలో గత పదేళ్లలో 30కి పైగా స్పిన్నింగ్ మిల్లులు ఈ ప్రాంతంలో ఏర్పడినా స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగలేదు. జిల్లాలో సగటు అక్ష్యరాస్యత 67 శాతం ఉండగా పాఠశాల విద్యార్థుల డ్రాపౌట్ రేటు 28 శాతంగా ఉంది. పల్నాడు ప్రాంతంలోని కొన్ని మండలాల్లో అక్షరాస్యత 40 నుంచి 50 శాతం లోపు ఉంది. పల్నాడు రైతుల కోసం దుర్గిలో మిర్చియార్డు నిర్మించినా నిరుపయోగంగా మారింది. గుంటూరులోని వ్యాపారుల వత్తిడి వల్ల దుర్గిలో క్రయ విక్రయాలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయలేదు. రెండేళ్లుగా అదిగో.. ఇదిగో.. అంటూ కాలయాపన చేశారు. పల్నాడులో వరికపూడిశెల, అనుపు ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయడంలో 10 ఏళ్లుగా కాలయాపన జరుగుతోంది. బుగ్గవాగు రిజర్వాయర్ విస్తరణ కాగితాలకే పరిమితం అయింది. రైతాంగంలో 65 శాతం కౌలు రైతులున్నారు. కౌలు రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వకపోయినా రెండు ప్రధానపార్టీల ప్రజా ప్రతి నిధులు ప్రేక్షకపాత్ర పోషించారు. వెనుకబడిన పల్నాడు ప్రాంతంలో సిమెంట్ కర్మాగారాలకు అనువైన ప్రాంతాలున్నాయి. పదేళ్ల నుండి ప్రయివేటు సంస్థలు,

2 లో

5 లో

నోటుకు ఓటు వేయొద్దు

కమ్యూనిస్టులను చట్టసభలకు పంపించండి

మంగళగిరి మండలం చినకాకానిలో సిపిఎం, సిపిఐ అభ్యర్థులు జొన్నా శివశంకరరావు, జంగాల అజయ్ కుమార్ ప్రచారం

ఎఎన్‌యులో న్యాక్ కమిటి పర్యటన

ప్రజాశక్తి - ఎ ఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) పీర్ కమిటీ పర్యటన బుధవారం ప్రారంభమైంది. విశ్వవిద్యాలయం పురోగతి, ప్రగతి పై వైస్ ఛాన్స ల ర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్ కమిటీకి నివేదిక సమర్పించారు.వర్సిటీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకులు సాధిస్తుం దని దీనికి ముఖ్య కారణం బోధన, పరిశోధన, క్రీడా రంగాల్లో వినూత్న మార్పులు వచ్చేలా సమాజానికి ఉపయోగపడే కోర్సులను ప్రారంభిస్తున్నామని విద్యార్థులు కోర్సులు పూర్తి చేసిన వెంటనే ఉపాధి లభించేలా వారికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఆర్ట్స్, సైన్సు, క్రీడా, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలతో విశ్వవిద్యాలయంలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ విశ్వవిద్యాలయంగా ఏర్పడిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నేడు గ్లోబల్ స్థాయికి ఎదిగిందన్నారు. విద్యార్థులకు ఏ విశ్వవిద్యాలయంలో లేని విధంగా వసతులు కల్పిస్తున్నట్లు వీసి ఇచ్చిన నివేదికపై నాక్ కమిటీకి ఉన్న సందేహాలను నివృతి చేశారు. అనంతరం ఐక్యూ ఏసీ విభాగం నివేదికను కోఆర్డినేటర్ ఆచార్య సంధ్య కోల్ వివరించారు. అధికారిక నివేదికల

2 లో

నేటితో నామినేషన్ల ముగింపు

ఇప్పటి వరకు గుంటూరు జిల్లాలో 150, పల్నాడు జిల్లాలో 200 నామినేషన్లు దాఖలు

2లో



ఇండియా వేదిక బలపరచిన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చుక్కా చంద్రపాల్ సత్తెనపల్లిలో నామినేషన్ దాఖలు

నరసరావుపేట కలెక్టరేట్‌లో పార్లమెంట్ స్థానానికి వైసిపి అభ్యర్థిగా అనీల్ కుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు

వినుకొండలో నామినేషన్‌కు భారీ ర్యాలీతో తరలి వెళుతున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు, వాహనంపై పల్నాడుజిల్లా టిడిపి అభ్యర్థులు, నాయకులు

ప్రజాసమస్యలపై కొరవడిన హామీలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తులు వివిధ సిమెంట్ ప్యాక్టరీల పేరుతో 12 వేల ఎకరాల భూములను సేకరించి పరిశ్రమలను నిర్మించకుండా బీడు పెట్టారు. పల్నాడు ప్రాంతంలో ఒక ప్రభుత్వ డిగ్రి కళాశాల మాత్రమే ఉన్నది. పల్నాడు ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. వినుకొండ, మాచర్ల, గురజాల నియోజకవర్గాలు పల్నాడులో కొన్ని ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ఆ ప్రాంతంలో గిరిజనులు ఎక్కువమంది వున్నారు. గిరిజనులు నివశించే తండాలు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదు. అలాగే రవాణ సౌకర్యం లేని తండాలు, తాగునీటి వసతి లేని గ్రామాలు, పాఠశాల వసతి లేని పరిస్థితులు ఉన్నాయి. గిరిజనులకు విద్య అభివృద్ధి కాకుండా సామాజికాభివృద్ధి జరగదు. బొల్లాపల్లి, మాచర్ల, వెల్దుర్తి, కారంపూడి మండలాల్లో అక్షరాస్యత 40 నుంచి 50 శాతం మాత్రమే వుంది. మధ్యలోనే చదువు మానేసే వారి సంఖ్య ఎక్కువుగా వుంది. ఈ నేపథ్యంలో పల్నాడు ప్రాంతంలో పిజి సెంటర్‌ను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశా లను ఏర్పాటు చేయాలి.ఉన్నత విద్యకు పలు యూనివర్సిటీలు, కళాశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

ఎఎన్‌యులో న్యాక్ కమిటి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం కమిటీ మూడు బృందాలుగా ఏర్పడి వివిధ విభాగాలను పరిశీలించారు. విభాగాల తనిఖీల్లో భాగంగా నాక్ పీర్ కమిటీ సభ్యులు పలు విభాగాల్లో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు కోర్సులు ఎంచుకోటానికి కారణం, భవిష్యత్తు ప్రణాళిక, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎంపిక పట్ల మీ అభిప్రాయం, ఇక్కడ అందిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్, సౌకర్యాలు, లేబరేటరీలు, విభాగాల పనితీరు, అధ్యాపకులు, అర్హతలు వంటి విషయాలను విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు.

నాక్ పీర్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ రాజేష్ సింగ్ , అనిల్ కుమార్ మహపాత్ర లు సైన్స్ విభాగంలోని బయోటెక్నాలజీ, బయో కెమిస్ట్రీ, బాటని, మైక్రోబయాలజీ, ఎన్విరాన్మెంటల్ సైన్సెస్, ఫుడ్ అండ్ న్యూట్రిషనల్ సైన్సెస్, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, జువాలజీ, జియాలజీ, న్యాయ శాస్త్ర విభాగం, బుద్ధిజం విభాగం, ఎకనామిక్స్, కామర్స్ మేనేజ్మెంట్, ఎడ్యుకేషన్, సోషియాలజి ,సోషల్ వర్క్, హిస్టరీ అండ్ ఆర్కియాలజీ, బాలసుబ్రమణ్యం పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగాలను తనిఖీ చేశారు.

మరొక కమిటీలో ఉన్న ప్రొఫెసర్ సచిన్ దేశముఖ్, సంజయ్ జైన్ లు ఫార్మసీ కళాశాల, యానిమల్ హౌస్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం, క్రీడా ప్రాంగణం, ఇండోర్ స్టేడియం లను పరిశీలించారు. ప్రొఫెసర్ డేవిడ్ పీటర్, రాజగోపాల్ శరవనన్ ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ కళాశాల సందర్శించి అక్కడ విభాగాలతో పాటు ఇంకుబేసిన్ సెంటర్లను కూడా పరిశీలించారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అంగన్వాడీ తొలగింపు

ఉత్తర్వులు జారీ చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అంగన్వాడీని విధుల నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం చోటు చేసుకున్న వివరాలు... వినుకొండ నియోజకవర్గంలో మంగళవారం వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు ఎన్నికల ప్రచారంలో వినుకొండ పట్టణం 14వ వార్డుకు చెందిన అంగన్వాడీ కార్యకర్త కొలకలూరి జ్యోతి పాల్గొన్నారు. ఆమెను విధుల నుండి తొలగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అంగన్వాడీ కార్యకర్త విషయమై తక్షణమే స్పందించిన జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

నగదు,మద్యం, బహుమతులు

అక్రమంగా రవాణా చేస్తే ఫిర్యాదు చేయండి : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికలు-2024 నిర్వహణలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ టీములకు ఎక్కడైనా మద్యం, నగదు మరియు ఇతర వస్తువులు ఏమైనా పంపిణీ చేస్తున్నట్లు గుర్తించినట్లయితే వెంటనే 7032983491/9392696891 నెంబర్లకు కాల్ చేసి తెలియజేయవలసిందిగా జిల్లా ఎన్నికల అధికారి శివ శంకర్ లోతేటి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.

వలస పక్షులకు స్థానంలేదు : గల్లా మాధవి

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గుంటూరులో నటన చేసే వలస పక్షులకు స్థానం లేదని, అభివృద్ధి, సంక్షేమం చేసే వారికి మాత్రమే ప్రజలు పట్టం కడతారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గల్లా మాధవి పేర్కొన్నారు. బుధవారం గుంటూరు 32 బ్రాడీపేట,36 డివిజన్ స్థంబాలగురువు లో మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా డివిజన్ లో వైసిపి కి చెందిన 50కుటుంబాలు టిడిపి లో చేరాయి. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే ప్రస్తుతం ఉన్న సంక్షేమపథకాలను ఆపేస్తారని ప్రచారం చేస్తున్నారని అలాంటి ప్రచారం నమ్మవద్దని తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, పశ్చిమ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను గెలిపించాలన్నారు. డివిజన్ అధ్యక్షుడు జుపిటర్ ప్రసాద్,బండారు రాధికా,తెలంగాణ శ్రీను,గూడపాటి రమేష్,కట్టా కాళిదాస్, నేపాకా పద్మ పాల్గొన్నారు.

దుష్ప్రచారం తగదు : గల్లా రామచంద్రరావు

తన ప్రతిష్ట దెబ్బతీసేలా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ప్రముఖ వ్యాపార వేత్త గల్లా రామచంద్రరావు తెలిపారు. తన

వ్యాపార సంస్థలు నష్టాలలో ఉన్నాయని, అప్పులు చేశామని కొన్ని సంస్థలు చేస్తున్న తప్పుడు ప్రచారం నమ్మవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బలమైన కార్మిక పోరాటాలే మేడేకి స్ఫూర్తి

ప్రజాశక్తి-గుంటూరు

పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసే విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక పోరాటాలే శరణ్యమని ప్రగతిశీల కార్మిక సమాఖ్య నగర కార్యదర్శి ఎన్.పోతురాజు పేర్కొన్నారు. పికేఎస్ ఆధ్వర్యంలో ముందస్తు మేడే దినోత్సవ కార్యక్రమం కరపత్రాలను స్థానిక బ్రాడీపేట అంబేద్కర్ కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఇతర ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పోతురాజు మాట్లాడుతూ దేశంలో అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటిస్థానంలో లేబర్‌కోడ్‌లు తీసుకొచ్చి, ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటలకు మార్చే కుట్ర జరుగుతుందన్నారు. బలమైన కార్మిక ఉద్యమాలే ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు ప్రత్యామ్నాయమని ఆయన తెలియజేశారు కార్యక్రమంలో భీమ్‌భారత్ పాగళ్ల ప్రకాష్, కేఎన్‌పిఎస్.సిహెచ్ రాజశేఖర్, న్యాయవాది శిఖా సురేష్‌కుమార్, బీసీ నాయకులు టి.నరసింహారావు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు బత్తుల వీరాస్వామి,



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

అంజన్‌కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటితో నామినేషన్ల ముగింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియవేగంగా జరుగుతుంది. నామినేషన్ల దాఖలుకు గురువారం చివరి రోజు కావడంతో ఇప్పటివరకు నామినేషన్లు దాఖలు చేయని వారు, ఇప్పటికేనామినేషన్లు సమర్పించిన వారిలో తప్పులు దొర్లినవారు బుధవారం నామినేషన్లు వేయడానికి ఉద్యుక్తులవుతున్నారు. గుంటూరు,పల్నాడు జిల్లాలో బుధవారం పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. గుంటూరు లోక్‌సభకు 10, నర్సరావుపేట లోక్‌సభకు 10 చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. నర్సరావుపేట లోక్‌సభకు వైసిపి అభ్యర్థి పి.అనిల్‌కుమార్ తరుపున పి.జాగృతి నామినేషన్లు దాఖలు చేశారు.పల్నాడు జిల్లాలో జిల్లాలో 62మంది నామినేషన్లు దాఖలు చేయగా

పొన్నూరులో నామినేషన్ దాఖలు చేస్తున్న వైసిపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ

పొన్నూరులో ధూళిపాళ్ల ర్యాలీ

గుంటూరుజిల్లాలో 45 మంది వేశారు. పొన్నూరులో టిడిపి అభ్యర్థి దూళిపాళ్ల నరేంద్ర, వైసిపి అభ్యర్థి అంబటి మురళీ, తెనాలి వైసిపి అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్, ప్రత్తిపాడులో వైసిపి అభ్యర్థి బలసాని కిరణ్‌కుమార్, గురజాలలో వైసిపి అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసిన వారిలో ఉన్నారు.అలాగే తెనాలి జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లు దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థులు ఎం.రాధాకృష్ణ (చిలకలూరిపేట), షేక్ మహబూబ్ భాషా (నర్సరావుపేట), చుక్కా చంద్రపాల్ (సత్తెనపల్లి),కొరివి వినయ్‌కుమార్ (పత్తిపాడు), రాచకొండ జాన్‌బాబు, నూనె పవన్ తేజ నాయుడు (గుంటూరు పశ్చిమ), తియ్యగూర యలమందారెడ్డి (గురజాల) తదితరులు ఉన్నారు. గుంటూరు తూర్పు నుంచి టిడిపి రెబల్ అభ్యర్థులుగా షేక్ ముఖరం పాషా, షేక్ మెహమూదా తదితరులు నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటి వరకు ఇండియా బ్లాక్ తరుపున ప్రకటించిన అభ్యర్థలంతా దాదాపుగానామినేషన్ల దాఖలు ప్రక్రియను పూర్తి చేశారు. ఇప్పటి వరకు గుంటూరుజిల్లాలో 150, పల్నాడుజిల్లాలో 200 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా అనీల్ కుమార్ యాదవ్ నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి పల్నాడు జిల్లాలో 6వ రోజైన బుధవారం నరసరావుపేట వైసిపి పార్లమెంట్ అభ్యర్థిగా అనీల్ కుమార్ యాదవ్ తరపున ఆయన భార్య జాగతి, వైసిపి సీనియర్ నాయకులు గజ్జల బ్రహ్మారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేశారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి శివ శంకర్ లోతేటికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఎన్నికల సిబ్బంది నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రతలు తీసుకోవాలి

తాడేపల్లి పిహెచ్‌సి వైద్యురాలు శాంతకుమారి

ప్రజాశక్తి-తాడేపల్లి

వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలుల కారణంగా వడదెబ్బ తగిలే అవకాశం ఉందని తాడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి.శాంతకుమారి హెచ్చరించారు. దీనికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సరైన సమయంలో చికిత్స తీసుకోవడం ద్వారా వడదెబ్బ నుంచి బయట పడవచ్చని చెప్పారు. వేసవి కాలంలో నీరు, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. రోజుకు కనీసం 15 గ్లాసుల మంచినీరు తీసుకోవాలన్నారు. పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రెండు పూటలా స్నానం చేసి భోజనం పరిమితంగా చేయడం మంచిదని సూచించారు. తేలికైన కాటన్ వస్త్రాలు ధరించాలని, ఆరు బయట పడుకుంటే దోమ తెరలు వాడాలని కోరారు. ఎండల సమయంలో సాధ్యమైనంత వరకు ఇంటి వద్దనే ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. రోడ్ల మీద అమ్మే రంగు పానీయాలు, కలుషిత ఆహారం తీసుకోవద్దని చెప్పారు. తాజా కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం మంచిదన్నారు.

ప్రథమ చికిత్స

- వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడ ప్రదేశానికి చేర్చి చల్లని నీటితో ముంచిన గుడ్డతో తుడవాలి.

- శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు చల్లని గాలి తగిలే విధంగా చూడాలి. - ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్‌ను, ఒఆర్ఎస్ ద్రావణాన్ని తాగించాలి - వడదెబ్బ తగిలి అపస్మారక స్థితికి చేరిన వ్యక్తికి నీరు తాగించకూడదు.

కొమెరపూడిలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి

పోలీసులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు సమన్వయంతో పనిచేయాలని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి సత్తెనపల్లి సబ్ డివిజన్ పోలీసులను ఆదేశించారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడి రాజుపాలెం మండలం బలిజేపల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను గుంటూరు రేంజ్ ఐజి ఎస్ . త్రిపాఠి బుధవారం తనిఖీ చేశారు. అనంతరం సత్తెనపల్లి పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో సబ్ డివిజన్ పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా పెట్టాలని సూచించారు. పోలీసులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఎస్పీ జి గుర్నాధబాబు , సత్తెనపల్లి రూరల్ సిఐ ఎం.రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుడి కాలువను పరిశీలిస్తున్న కెఆర్ఎంబి సభ్యులు

సాగర్ కుడి కాలువ పరిశీలన

ప్రజాశక్తి-విజయపురిసౌత్

కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు డిఇ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కుడి కాలువను పరిశీలించారు. ముం దుగా కుడి కాలువ వద్ద అమ ర్చిన టెలీమీటర్లను పరిశీలించారు. కుడి కాలువ ద్వారా విడు దల అవుతున్న నీటి ప్రవాహాన్ని అంచనా వేశారు. ఇరిగేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట కెఆర్ఎంబి జెఇ రాజేష్‌చారి, డిఇ లు మురళీధర్ ,లింగమూర్తి, జెఇ బాబూ మియా,ఎఇ యుగంధర్ ఉన్నారు.

టిడిపి వర్గీయులపై వైసిపి నాయకుల దాడి

ఒకరి పరిస్థితి విషమం

చింతల సీతారామాంజనేయులు, తిరువెంగళ చలమయ్య

ప్రజాశక్తి-ఈపూరు

వైసిపి నాయకులు గొడ్డలితో దాడి చేయగా టిడిపి నాయకులు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని ఇనిమెళ్ల గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన చింతల సీతారామాంజనేయులు, తిరువెంగళ చలమయ్య కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు నామినేషన్ కార్యక్రమానికి వినుకొండ వెళ్లి స్వగ్రామం ఇనిమెళ్ళకు వచ్చి పొలం పనులకు వెళుతుండగా ఆ మార్గంలో కాపు కాసిన గ్రామానికి చెందిన వైసిపి నాయకులు తమ్మిశెట్టి అంజి, మరికొంత మంది కలిసి గొడ్డలితో దాడి చేసినట్లు బాధితులు తెలిపారు. చింతల సీతారామాంజనేయులకు తలలో తీవ్ర గాయం కాగా, తిరువెంగళ చలమయ్యకు తలలో గాయంతో పాటు ఎడమ చేయి విరిగింది. చింతల నాగరాజుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఈపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అనంతరం నరసరావుపేట తరలించారు. చింతల సీతారామాంజనేయులు పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

దాడి అనంతరం గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకోగా ఇరువర్గాలు రాళ్లు కర్రలతో దాడులకు ఉపక్రమించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ క్రమంలో టిడిపి వర్గానికి చెందిన మహిళలు గ్రామంలో రోడ్డుపై బైఠాయించి న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.

విద్యార్థిని రిషితకు పల్నాడు కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి-అచ్చంపేట

పదవ తరగతి పరీక్షలలో 595 మార్కులతో జిల్లాలో రెండవ స్థానం రాష్ట్రంలో నాలుగో స్థానం నిలిచిన విద్యార్థి రిషితను పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ బుధవారం అభినందించారు అచ్చంపేట మండలం బ్లూబెల్స్ పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ సునీత మర్యాద పూర్వకంగా కలెక్టర్ ని కలిశారన్నారు ఈ సందర్భంగా అచ్చంపేటలో ఆమె విలేకరులతో మాట్లా డుతూ రిషితని దుశ్శాలవతో కలెక్టర్ సత్కరించారు కలెక్టర్ బాలిక తో మాట్లాడుతూ భవిష్యత్తులో ఏం సాధించాలని కోరుకుంటున్నాం అని అడిగిన ప్రశ్నకు రిషిత జవాబిస్తూ సివిల్స్ సాధించాలని కోరిక అని తెలి పింది. కలెక్టర్ రిషితకు కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చారన్నారు అంతేకాకుండా రిషిత తండ్రి గోవిందరాజు వ్యవసాయం, తల్లి శ్రీలక్ష్మి స్కూల్ టీచర్ గా పని చేస్తుంది బాలికను ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా తల్లిదండ్రులు దోహదపడాలని కలెక్టర్ తెలిపినట్లు చెప్పారు.

రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల పేరు నిలబెట్టిన విద్యార్థిని రిషిత వారి తల్లిదండ్రులకు పాఠశాల తరపున అభినందనలు చెప్పినట్లు ప్రిన్సిపల్ మేరీ సునీత విలేకరులకు తెలిపారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని, మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

తెలంగాణ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలో అక్రమంగా తెలంగాణ మద్యాన్ని సరఫరా చేస్తున్న పట్టణానికి చెందిన తమ్మిశెట్టి దుర్గాప్రసాద్ అనే వ్యక్తి వద్ద నుండి 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుందామని పిడుగురాళ్ల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ దారా సూర్యనారాయణ బుధవారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ నందు రైల్వే పోలీసులు మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పిడుగురాళ్ల జాయింట్ రైడ్ లో భాగంగా అర్ధవీడు మండలం పాపినేని పల్లి గ్రామానికి చెందిన ఆలమూరు చిన్న వెంకటేశ్వర్లు వద్దనుండి 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకన్నట్లు చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించమని అన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని చెప్పారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-దుగ్గిరాల

మొక్కజొన్న నూ ర్పిడి యంత్రం ప్రమాదవశాత్తు కాలు వలు దిగిపోయిన సంఘటన మంగళవారం జరిగింది.. మండల కేంద్రం దుగ్గిరాలలోని పాతలా కుల వద్ద పంట పొలాలను నూర్పిడి చేసి వస్తుండగా మలుపు తిప్పే క్రమంలో స్టీరింగ్ స్టక్ (బిగిసుకుపోయినది) అయినది. దీనితో భారీ యంత్రం నిజా ంపట్నం తూర్పు కాలువలో దిగిపోయింది.

చెరువులకు త్రాగునీరు అందించే క్రమంలో కాలువలకు నీరు వదిలి ఉన్నారు. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణహాని జరగలేదు. యంత్రం కర్నూలు జిల్లా నంద్యాల ప్రాంతానికి చెందినది కాక దానిని నడుపుతున్న డ్రైవర్లు పంజాబ్ రాష్ట్రానికి చెందినవారు.

CHANGE OF NAME

I, VIMALA DEVI, resident of Door No. 4-5-27/3, 2/2 Vidya Nagar, Chandra mouli Nagar, Guntur, Guntur District, Andhra Pradesh, India. has changed my name to **VIMALA DEVI SUKHRAJJI** (new name). Henceforth I will be called as **VIMALA DEVI SUKHRAJJI** (new name) for all purposes

మిర్చి నిల్వలు

		బ్యాగులు
మిర్చి దిగుమతి	:	69,174
మిర్చి ఎగుమతి	:	72,153
మిర్చి నిల్వ	:	48,590

మిర్చి ధరలు

	రూపాయలలో
334	8,000 - 17,000
నెం.5	9,000 - 14,500
273	7,500 - 13,500
341	8,000 - 16,500
4884	9,500 - 13,000
సూపర్ 10	10,000- 12,000
	నాన్ ఎసి
తేజ	8,000 - 20,000
బడిగి	8,000 -15,000
దేవనూరు డీలక్స్	8,500 -15,000
తాలుకాయలు	5,000 - 11,500

తెనాలిలో శాఖా గ్రంథాలయంలో తనిఖీ

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదార సుబ్బరత్నమ్మ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులకు అందుబాటులో ఉన్న పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులు, పాఠకులతో మాట్లాడారు. గ్రంథాలయ రికార్డులు పరిశీలించి, గ్రంథాలయ సెస్సు వసూలుకు తగిన కృషి చేయాల్సిందిగా గ్రంథాలయాధికారిణి కె.రమాదేవిని ఆదేశించినట్లు ఆమె తెలిపారు.

రికార్డుల తనిఖీలో సుబ్బరత్నమ్మ

CHANGE OF NAME

I, SUKRAJ HUNDIA (Old name), resident of Door No. 4-5-27/3, 2/2 Vidya Nagar, Chandramouli Nagar, Guntur, Guntur District, Andhra Pradesh, India. has changed my name to **SUKHRAJ MOHANLAL**(new name). Henceforth I will be called as **SUKHRAJ MOHANLAL** (new name) for all purposes.

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్

ప్రజాశక్తి -పొన్నూరు

పొన్నూరు పట్టణం లోని బాపట్ల బస్ స్టాండ్ వద్ద ఇరువురు వ్యక్తులు అక్రమ మద్యం కలిగి ఉన్నారనే సమాచారం మేరకు బుధవారం సాయంత్రం పోలీసు సిబ్బందితో కలిసి వారిని అర్బన్ ఎస్సై రాజకుమార్ అదుపులోకి తీసుకున్నారు. కష్ణా జిల్లా నాగాయ లంక మండలం మెరకపాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు, అదే గ్రామానికి చెందిన చెందిన దోవారి రాజు అనే వ్యక్తులను వద్ద నుంచి వివిధ రకాల బ్రాండ్లకు చెందిన 13 అక్రమ మద్యం బాటిళ్ల ను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పొన్నూరు అర్బన్ చేసిన ఎస్ఐ ఎ.రాజకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

CHANGE OF NAME

I, SURESH SONAL (old name) resident of Door No. 4-5-27/3, 2/2 Vidya Nagar, Chandramouli Nagar, Guntur, Guntur District, Andhra Pradesh. have changed my name to **SONAL** (new name) Henceforth I will be known as **SONAL** (New name) for all purpose.

CHANGE OF NAME

I, SUKHRAJ VISHAL KUMAR HUNDIA (old name), resident of Door No. 4-5-27/3, 2/2 Vidya Nagar, Chandra mouli Nagar, Guntur, Guntur District, Andhra Pradesh, India. has changed my name to **VISHAL KUMAR**.(new name) Hence forth I will be known as **VISHAL KUMAR** (new name) for all purposes.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
O.S 58/2021

Between:
గంగూరి చంద్రశేఖర్. ...వాది
And
చిన్నం వెంకాయమ్మ మరియు 5 ఇతరులు.
....ప్రతివాదులు

To,
కాట్రగుంట విజయలక్ష్మీ (D4)
W/o నరసింహారావు, R/o పెద్దనెమలిపురి గ్రామం, రాజుపాలెం మండలం, పల్నాడు జిల్లా.

పై నంబరు దావాలో వాది దావా షెడ్యూల్ ఆస్థిని పార్టిషన్ నిమిత్తం దాఖలు చేసి సదరు దావాలో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు దావా నోటీసులు ఎన్నిసార్లు పంపిననూ దావా విషయం మీకు తెలిసి కూడా దావా నోటీసులు తీసుకోనందున ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టు వారి ఎదుట ది. 01-05-2024 ఉదయం 10.30 ని.లకు మీరు హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో.

వాయిదా ది.01-05-2024. **ఇట్లు.**
కె.భాగ్యలక్ష్మి,
వాది తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

8 నామినేషన్లు దాఖలు: రిటర్నింగ్ అధికారి

ప్రజాశక్తి-మాచర్ల

మే 13న మాచర్ల అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలలో పోటి చేసేందుకు బుధవారం 8 మంది అభ్యర్థుల నుండి నామినేషన్లు అందినట్లు రిటర్నింగ్ అధికారి, పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తరుపున జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి జూలకంటి శోభారాణి, వైసిపి పార్టీ తరుపున పిన్నెల్లి వెంకట రామిరెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా డేగల సైదారాజు, గోల్లా శ్రీనివాసరావు, షేక్ మాబూజాని, సత్యనారాయణచారి, గోపాలుని శ్రీనివాసరావులు నామినేషన్లు వేసినట్లు వివరించారు. అంతకు ముందర డిఎస్‌పి పల్లంరాజు, ఇతర పోలీసు అధికారులతో శాంతి భద్రతలపైచర్చించారు.

పెదకూరపాడులో ఏడు నామినేషన్లు

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థు లుగా ఏడు నామినేషన్లు బుధవారం దాఖలైనట్లు ఆర్వో శ్రీరాములు తెలిపారు. జై భీమ్ రావ్ భారత పార్టీ తరపున చిరంజీవి, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున చిలకా కోటేశ్వరరావు, నవోదయం పార్టీ తరఫున బంక విజయ్ కుమార్, ఇండిపెండెంట్‌గా మామిడి వెంకట సత్యనారాయణ మూర్తి, బంక తిరుపతయ్య, శెట్టి శ్రీదేవి, బాణావతి మురళీకృష్ణ నాయక్ నామినేషన్ వేసినట్లు తెలిపారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న కాసు మహేష్ రెడ్డి

గురజాలను అభివృద్ధి చేశాం

నామినేషన్ దాఖలు వేసిన కాసు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గురజాల నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా కాసు మహేష్ రెడ్డి రెండోసారి నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణం నుండి ర్యాలీగా బయలుదేరి గురజాల ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమణ కాంత్ రెడ్డికి నామినేషన్ పత్రాలు అందించారు. అనంతర నిర్వహించిన సభలో కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ గురజాలను అభివృద్ధి చేశామని మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని అన్నారు.రానున్న ఎన్నికల్లో వైసిపి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. గురజాల నియోజకవర్గం నుండి ఏడుసార్లు పోటీ చేశానని చెబుతున్న యరపతినేని శ్రీనివాసరావుపై విమర్శలు చేశారు.

ఇండియా వేదిక అభ్యర్థులు నామినేషన్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇండియా వేదిక బలపరచిన చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెసు పార్టీ అభ్యర్థి ఎం.రాధాకృష్ణ బుధవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా భారీ ఊరేగింపు అట్టహాసంగా జరిగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు కళామందిర్ సెంటర్ నుంచి గడియార స్తంభం మీదుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం రాధాకృష్ణ తన నామినేషన్ ప్రతాలను ఎన్నిక ల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అనంతరం విలేకరులతో రాధాకృష్ణ మాట్లాడుతూ శాసనసభ, సార్వత్రిక ఎన్నికలు అత్యంత కీలకమైనవని అన్నారు. ఈ నియో జకవర్గంలో 70 శాతం మంది ప్రజలు కార్మికులు, కర్షకులు బడుగు, బలహీ న వర్గాల వారు ఉన్నారని చెప్పారు. చిలకలూరిపేటకు వ్యవసాయం ప్రధాన ఆధారమని, చిలకలూరిపేట మండల పరిధిలోని గోపాలంవారిపాలెంలో రాష్ట్రం లోనే మొదటి సారిగా ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి 250 ఎకరాలు నీరు అందించేందుకు కృషి చేసిన సోమేపల్లి సాంబయ్య గురించి ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఇప్పటికీ పేదల పక్షాన నిలు చున్న కాంగ్రెస్‌ను ప్రజలు దీవించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. అనం తరం సిపిఎం పట్టణ కార్యదర్శి పేరు బోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డబ్బు పంచే వారిని నమ్మొద్దని, ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసే కాంగ్రెస్, సిపిఎం,సిపిఐ బలపర్చిన రాధాకృష్ణను గెలిపించాలని కోరారు. సిపిఐ ఏరియా సమితి కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ మాట్లాడుతూ చిన్నాపెద్ద సమస్యలపై కాంగ్రెస్ పార్టీతో కలిసి గత ఐదేళ్లుగా పోరాటం చేస్తున్నామని ప్రజల సమస్యలు బాగా తెలిసిన వ్యక్తి రాధాకృష్ణ అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, సిపిఐ పి.రామా రావు, భగత్‌సింగ్, షేక్ సుభాని, నాగేశ్వరరావు, బాబురావు, సిపిఎం నాయకులు సీనియర్ నాయకులు కాళిదాసు, టి ప్రతాపరెడ్డి, ఎం.విల్సన్, ఎస్. లూతర్, కె.రోశయ్య, జి.హరిబాబు, శ్రీనివాసరావు, బి. కోటనాయక్, కె.రోశయ్య పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో కాంగ్రెస్ అభ్యర్థి ఎం.రాధాకృష్ణ నామినేషన్ సందర్భంగా కాంగ్రెస్, సిపిఎం,సిపిఐ నాయకులు

రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించిన రాధాకృష్ణ చిత్రం

పిడుగురాళ్లలో ఇండియా కూటమి అభ్యర్థి తియ్యగుర యలమందరెడ్డి నామినేషన్ సందర్భంగా నిర్వహిస్తున్న ర్యాలీ, నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న చిత్రం

చుక్కా చంద్రపాల్ నామినేషన్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన ఆరవ రోజు 7 గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇండియా వేదిక అభ్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన చుక్కా చంద్రపాల్ నామినేషన్ పత్రాలు అందజేశారు. జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి నకరికల్లు కు చెందిన షేక్ దరియావలి, ఆంధ్ర రాష్ట్ర సమితి అభ్యర్థిగా పెదమక్కెనకు చెందిన కూరపాటి డేవిడ్ రాజు, స్వతంత్ర అభ్యర్థులుగా బలిజేపల్లికి చెందిన పాడి మణికంఠ, సత్తెనపల్లికి చెందిన ఎల్. రవి కుమార్, పెదకాకాని మండలం కొప్పురావూరుకు చెందిన మేకల సుబ్బారావు, కొప్పురావూరికి చెందిన తోట వెంకటేశ్వర రావు సత్తెనపల్లి అసెంబ్లీ నియో జకవర్గానికి నామినేషన్ దాఖలు చేశారు. జై భీమ్ భారత్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్ కుమార్, స్వతంత్ర అభ్యర్థి, కందు కూరు జక్రియా రెండోవ సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు ఇండియా వేదిక అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో సిపిఎం సత్తెనపల్లి మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, సిపిఐ ఏరియా కార్యదర్శి ఇర్మియా, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మతతత్వ పార్టీలను ఓడించండి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

గురజాల నియోజకవర్గ ఇండియా కూటమి అభ్యర్థిగా తియ్యగూర యలమందరెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల పట్టణం నుండి వామపక్షాల ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి గురజాల ఆర్డిఓ కార్యాలయానికి చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జివి రమణ కాంత్ రెడ్డికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఎన్నికల సిబ్బంది నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసరావుపేట పార్లమెంట్ ఇండియా వేదిక అభ్యర్థి అలెగ్జాండర్ హాజ రయ్యారు. ఈ సందర్భంగా యలమంద రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నరసరావుపేట పార్లమెంట్ ఇండియా కూటమి అభ్యర్థి అలెగ్జాండర్ మాట్లాడుతూ దేశాన్ని నాశనం చేస్తున్న బిజెపికి వ్యతిరేక ఓటును ఏకం చేయాలని, గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఒక్కరోజే 64 మంది అభ్యర్థులు నామినేషన్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి పల్నాడు జిల్లాలో ఆరో రోజైన బుధవారం ఒక్కరోజే 64 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థులుగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి సుస్మిత, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మహబూబ్ బాషా, స్వతంత్ర అభ్యర్థులుగా నరసరావుపేట పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది శ్రీరామినేని ప్రసాద్, తెలుగు రాజ్యాధికార సమితి అభ్యర్థిగా షేక్.జానీ బాషా, జాతీయ జనసేన పార్టీ తరపున గోదా రమేష్ కుమార్, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా బూదాల బాబూరావు, బూదాల సామ్యేలు నామినేషన్ పత్రాలను నరసరావుపేట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి.సరోజిని అందజేశారు. అదేవిధంగా జై భీంరావు భారత్ పార్టీ గురజాల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా జూలూరి రమేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా తియ్యగూర యలమందా రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా చెదిల నాగార్జున, గురజాల నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి జివి రమణ కాంత్‌రెడ్డికి అందజేశారు. మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థిగా జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, జూలకంటి శోభారాణి, స్వతంత్ర అభ్యర్థులుగాషేక్.మాబు జానీ, గొల్ల శ్రీనివాసరావు, వి.ఆర్.ఎస్ సత్యనారాయణచారి మారోజు, గోపాలుని శ్రీనివాసరావు, సైదా రాజు డేగల ఒక సెట్ నామినేషన్ పత్రాలను మాచర్ల నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి శ్యాం ప్రసాద్ కి అందజేశారు.

చిలకలూరిపేట నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా వైసిపి తరపున కావటి శివ నాగ మనోహర్ నాయుడు భార్య కావటి మాధవి, నవతరం పార్టీ తరపున 3వ సెట్ నామినేషన్ రావు సుబ్రహ్మణ్యం, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా కొప్పుల బాబురావు, రాష్ట్రపతి జన క్రాతి పార్టీ అభ్యర్థిగా షేక్ గౌస్, స్వతంత్ర అభ్యర్థిగా తుమ్మలూరి రమ ణయ్యలు చిలకలూరిపేట అసెంబ్లీ రిట ర్నింగ్ అధికారి నారదమునికి నామినేషన్ పత్రాలను అందజేశారు. పెదకూరపాడు, సత్తెనపల్లి నియోజకవర్గాల్లోని అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు.

వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి అభ్యర్థులుగా గోనుగుంట్ల వెంకట శివ ఆంజనేయులు, గోనుగుంట్ల లీలావతి, గోనుగుంట్ల హరీష్ బాబు, స్వతంత్ర అభ్యర్థిగా బొల్లా వీరాంజనేయులు, జయభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా చిరంజీవి నాయక్, జాతీయ జనసేన అభ్యర్థిగా అనీల్ నామినేషన్ పత్రాలను వినుకొండ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వరదా సుబ్బారావుకు అందజేశారు.

ఎంపి అభ్యర్థులుగా 10 నామినేషన్లు దాఖలు

నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థులు 10 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అభ్యర్థుల నుండి జిల్లా కేంద్రం నరసరావుపేట కలెక్టరేట్ లో నామినేషన్ పత్రాలను నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎల్.శివ శంకర్ పరిశీలించి స్వీకరించారు. వైసిపి తరపున ఎంపి అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, భార్య జాగృతి నామినేషన్లు దాఖలు చేయగా, టిడిపి నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా ఒక సెట్ నామి నేషన్ పత్రాలను లావు శ్రీకృష్ణ దేవ రాయలు తరపున పోనుగోటి వీరయ్య చౌదరి, స్వతంత్ర అభ్యర్థులుగా చల్లా సుబ్బారావు, మెట్టు నారాయణ రెడ్డి,అట్ల చిన వెంకటరెడ్డి, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థిగా గోదా రమేష్ కుమార్, జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థిగా కూచిపూడి జాన్ బాబు, తెలుగు రాజాధికార సమితి పార్టీ తరపున చిలువేరు గణేష్,పిరమిడ్ పార్టీ తరపున పోతురాజు నామినేషన్లు అందజేశారు.

నరసరావుపేట వైసిపి అసెంబ్లీ అభ్యరిగా నామినేషన్ దాఖలు చేస్తున్న గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి గా నామినేషన్ పత్రాలు ఇస్తున్న షేక్ మహబూబ్ బాషా

నోటుకు ఓటు వేయొద్దు - కమ్యూనిస్టులను చట్టసభలకు పంపించండి

సిపిఎం మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి జొన్నా శివశంకరరావు, సిపిఐ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ విస్తృత ప్రచారం

హారతులతో గ్రామాల్లో ఘనస్వాగతం - నియోజకవర్గంలో సిపిఎం శ్రేణుల ముమ్మర ప్రచారం

చినకాకానిలో అభ్యర్థులకు హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపించాలంటే పేదలకు న్యాయం జరగాలంటే కమ్యూనిస్టులను చట్టసభలకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొన్నారు. మండలం లోని చినకాకానిలో బుధవారం ఉదయం గుంటూరు ఎంపీ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్, మంగళగిరి ఎంఎల్ఏ అభ్యర్థి జొన్న శివశంకర్ లు విస్తృత ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రధాన రహదారుల్లో ర్యాలీగా ప్రచారం చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. చినకాకాని గ్రామంలో జంగాల, జొన్నకు మహిళలు పూల వర్షం, హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగిన ప్రజలతో ఉండి నిత్యం పోరాటం చేసే ఎర్రజెండా పార్టీలను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. యార్లగడ్డ సుబ్బారావు కాలనీ, దీన దయాల్ నగర్ లో ఎంతోమంది పేదలకు భూ పంపిణీ చేసిన సంగతిని గుర్తు చేశారు. ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులను పార్టీలను గెలిపించుకొని చట్టసభలకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జంగాల, జొన్న ఓటర్లకు పిలుపునిచ్చారు. చిన కాకాని గ్రామపరవీధుల్లో ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తూ కమ్యూనిస్టు చేసిన ఉద్యమాలను ప్రజలకు వివరించారు. చిన్న కాకాని గ్రామంలో, యార్లగడ్డ సుబ్బారావు కాలనీ, దీన దయాల్ నగర్, నిర్మించి, ఎంతోమంది పేదలకు భూమి పంపిణీ చేసింది కమ్యూనిస్టులేనని తెలిపారు. పేదల పక్షాన పోరాడే పార్టీలకు ఓట్లు వేయాలని ప్రజల పక్షాన నిత్యం రోడ్డు మీద నిలబడి అధికార పక్షాన్ని ప్రతిపక్షాన్ని నిలదీసి సమస్యలు పరిష్కరించడంలో కృషి చేసే ఎర్రజెండాలను గెలిపించుకోవాలన్నారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఎన్నో భూ

దోసెలు వేస్తూ జొన్నా శివశంకరరావు ప్రచారం

పోరాటాలు చేసి పేద ప్రజలకు భూములు పంచిన ఘనత కమ్యూనిస్టు పార్టీలదని, ప్రజా సమస్యల పరిష్కరించడంలో ముందుండే ఎర్రజెండా పార్టీకి ఓటు వేయాలని ఓటర్లకు జంగాల, జొన్న విజ్ఞప్తి చేశారు. చినకాకాని గ్రామంలో సిపిఎం పార్టీ సర్పంచ్‌గా ఉన్న కాలంలో గ్రామంలో నాణ్యమైన సిమెంట్ రోడ్లు, వాటర్ ప్లాంట్ తీసుకురావడం, హైవే నుండి గ్రామంలోకి వచ్చే మెయిన్ రోడ్డు నాణ్యమైన వేయడం, శిథిలావస్థలో ఉన్న పంచాయతీ బిల్డింగ్ స్థానంలో కొత్త పంచాయతీ బిల్డింగ్ కట్టించడం హిందూ స్మశాన వాటిక అధునాతనంగా చేయడం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో యార్లగడ్డ సుబ్బారావు కాలనీ ఏర్పాటు చేయడం వంటి అభివద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు.ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, కె. నళినీ కాంత్, సిపిఎం నాయకులు గండికోట బాబు వర ప్రసాద్, వట్రం పూర్ణ, కాకుమాను నాగేశ్వరరావు, కాజా శివ శంకర్ రావు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, యార్లగడ్డ వెంకటేశ్వర్రావు, జాలాది జాన్ బాబు, కటారి జేసుదాస్, మరియదాసు, పి మరియదాసు తదితరులు పాల్గొన్నారు. నూతక్కిలో అభ్యర్థులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వల్లూరు భారతి, భీమి రెడ్డి జానారెడ్డి, సుబ్బారెడ్డి, బ్రహ్మారెడ్డి , సుగుణ కుమార్ , సీతారామిరెడ్డి, సి పి ఐ నాయకులు బాబు పాల్గొన్నారు

తాడేపల్లిలో ప్రచారం

ప్రజాశక్తి-తాడేపల్లి

నిత్యం ప్రజల కోసం పని చేసే మంగళగిరి అసెంబ్లీ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లను ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం పట్టణ నాయకులు వేముల దుర్గారావు, దర్శనపు విజయ్‌బాబు కోరారు. 43 పార్టీలు బలపరిచిన ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించా లన్నారు. బుధవారం తాడేపల్లి పట్టణంలోని పోలకం పాడు, నులకపేటలోని జగ్జీవన్‌రామ్ కాలనీ, బ్రహ్మానందపురం, లెనిన్‌నగర్, ఇస్లాంపేట, ప్రకాష్‌నగర్ క్వారీ రోడ్డు ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్ష అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఫిరోజ్‌ఖాన్, బిట్రా రామారావు, బూరుగ వెంకటేశ్వర్లు, బాష, మున్ని, ఉష, తస్లిమ, మల్లేశ్వరి, రమణమ్మ పాల్గొన్నారు.

మంగళగిరిలో ప్రచారం

ప్రజాశక్తి మంగళగిరి

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గానికి ఇండియా బ్లాక్ వేదిక తరపున పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావును,

మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి కాలనీలో ప్రచారం

గుంటూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ ను గెలిపించాలని కోరుతూ బుధవారం మంగళగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కాలనీ, ఎమ్మెస్‌ఎస్ నగర్ ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ ఏర్పాటులో సిపిఎం కృషి చేసిందని ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ మాట్లాడుతూ అన్నారు. మతోన్మాద బీజేపీని, దాని మిత్రులను, వైసీపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ నాయకులు కే వెంకటేశ్వరరావు, కాసిం, నికల్సన్ తదితరులు ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు.

రానున్న సార్వత్రిక ఎన్నికలలో బిజెపి దాని కూటమి పార్టీలైన తెలుగుదేశం, జనసేన పార్టీలను, నిరంకుశ వైఖరి అలంబిస్తున్న వైఎస్ఆర్సిపి పార్టీలను ఓడించాలని ఆయన అన్నారు. మంగళగిరి శాసనసభ సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకరరావును సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ కు కంకి, కొడవలి గుర్తు పైన ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకురాలు వంకాయలపాటి శివనాగ రాణి, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు కంచర్ల సాంబశివరావు, డివైఎఫ్ఐ పల్నాడు జిల్లా నాయకులు రాజ్ కుమార్, ఆరుమళ్ళ నాగిరెడ్డి, సిపిఎం వడ్డేశ్వరం గ్రామ సహాయ కార్యదర్శి ఎస్ కే గన్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడుతున్న గోపాలరావు

కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసిన బిజెపిని ఓడించండి

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

కార్మిక చట్టాలను కాలరాసి, నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చిన బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని, వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పలనాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ గోపాలరావు అన్నారు. బుధవారం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిపిఎం శ్రేణులతో కలిసి విస్తత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల ను పని భద్రతా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రపన్నారని అన్నారు. కార్మికుల పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి వేశారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేసి, ప్రైవేట్ పారిశ్రామిక రంగాలను ప్రోత్సహిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

పిఎం గారూ.. ఇది తగునా...

ప్రజాశక్తి-తాడేపల్లి:ఎన్నికల సందర్భంగా ప్రధాని మోడీ విద్వేష వ్యాఖ్యలు చేయడాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబ్బారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం సంజీవనగర్‌లోని షామియానా కార్మికులతో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. విభిన్న జాతులు, సంస్కృతులు కలిగిన భారతదేశంలో ఒక వర్గాన్ని టార్గెట్ చేస్తూ మాట్లాడటం అభ్యంతరకరమన్నారు. ముస్లిం మైనార్టీలపై విద్వేష వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రజలు కొనుగోలు చేయలేని విధంగా పెరిగిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఒకపక్క సంక్షేమ పథకాలు ఇస్తూ మరో చేత్తో రెట్టింపు ప్రజల కొల్లగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ మాత్రం బలంలేని బిజెపికి అధికారి వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన పల్లకి మోస్తున్నాయని ఆందోళన వెల్లిబుచ్చారు. ఈ ప్రాంతంలో పేదల ఇళ్లస్థలాలు, పట్టాలు, ఇళ్లు కోసం పని చేస్తున్న వామపక్ష అభ్యర్థులు జొన్నా శివశంకరరావు, జంగాల అజయ్‌కుమార్‌లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శనపు విజయ్, ఫిరోజ్, బిట్రా రామారావు, దాసరి సరోజిని పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆవాజ్ రాష్ట్ర నాయకులు చిష్టి తదితరులు

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి మంగళగిరి

సిపిఎం నాయకులు, ఆవాజ్ పట్టణ నాయకులు షంషేర్ ఖాన్ 8 వ వర్ధంతి సందర్భంగా బుధవారం మంగళగిరి కొత్త బస్టాండ్ సెంటర్లో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఎ చిష్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షంషేర్ ఖాన్ పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పని చేశారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. మైనార్టీ ల కొరకు మంగళగిరి పట్టణంలో అనేక పోరాటలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు జేవి రాఘవులు, పి బాలకృష్ణ, పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ నాయకులు జె శివ బావన్నారాయణ, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు షేక్ బాషా, భావన నిర్మాణ రంగా కార్మిక సంఘం నాయకులు షేక్ జానీ బాషా, టి శ్రీనివాసరావు, ఆవాజ్ నాయకులు అన్వర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

29వ డివిజన్‌లోపర్యటిస్తున్న మంత్రి రజని

సంక్షేమ పథకాలతో పేదలను ఆదుకున్నాం

మంత్రి విడదల రజని

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

సంక్షేమ పథకాలతోనే పేదలను నేరుగా ఆదుకునేందుకు అవకాశం దక్కిందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం వైసిపి అభ్యర్థి విడదల రజని తెలిపారు. గుంటూరు నగరంలోని 29వ డివిజన్‌లో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పేద రైతుల భూములను రాజధాని నిర్మాణం నిమిత్తం తీసుకుని వారిని నట్టేటముంచిన చంద్రబాబు నాయుడుకి సిఎం జగన్‌ను విమర్శించే హక్కులేదన్నారు. పెత్తందారుల కలలను సాకారం చేయడానికే అమరావతి రాజధానిగా ప్లాన్ చేశారని ఆరోపించారు. రాజధానిలో పేదలకు టిడిపి ఒరగబెట్టింది ఏమి లేదనాన్నారు. గత ఐదేళ్లుగా గుంటూరు, విజయవాడలో పలు అభివృద్ధి పథకాలను పూర్తిచేసినట్టు తెలిపారు. విజయవాడలో బెంజి సర్కిల్ ఫ్లై ఓవర్, కృష్ణానది కరకట్ట నిర్మాణం, అంబేడ్కర్ స్మృతివనం ద్వారా నగరానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చారన్నారు. మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీలను కలిపి మెగా కార్పొరేషన్ ఏర్పాటుచేశారని, తద్వారా గుంటూరు, విజయ వాడల మధ్య హైవేకు రెండు వైపులా మొత్తం అభివద్ధి చెందుతోందన్నారు. గుంటూరు నగరంలో ప్రధాన రహదారు లన్నీ నిర్మాణం చేశామని, గాంధీ పార్కు, శిల్పారామంలను అభివద్ధి చేసి ప్రారంభించామని చెప్పారు. గుంటూరు వెస్ట్ నుంచి పోటీ చేస్తున్న తనను గెలిపిస్తే నియోజకవర్గంలో మున్నెన్నడూ జరగనంత అభివద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. మహబూబ్ నగర్, శ్రీరామ్ నగర్, వెంకట కష్ణ తదితర కాలనీల్లో మంత్రి రజని పర్యటించారు. ఎమ్మెల్యే మద్దాలి గిరి, డివిజన్ కార్పొరేటర్ షేక్ రోషన్, వైసిపి నాయకులు మాజీ కార్పొరేటర్ ఎస్.కె. సైదా, రామిరెడ్డి, వెంకటరెడ్డి, రమేష్, మజీద్, ఈశ్వరరావు, మున్నా, మాధవరావు పాల్గొన్నారు.

'పేటలో పసుపు జెండా ఎగరేస్తాం'

ప్రజాశక్తి - నరసరావుపేట

చంద్రబాబు నుండి బి-ఫారమ్ అందుకుంటున్న అరవింద బాబు

శ్రీకాకుళం జిల్లా పర్యటనలో ఉన్న టీడీపీ అధినేతను కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద బాబు కలిసి బీఫాం అందుకున్నారు. చంద్రబాబు తన పై నమ్మకంతో సీటిచ్చినందుకు తప్పకుండా రుణం తీర్చు కుంటానన్నారు. నరస రావుపేట నియోజకవర్గాన్ని గెలిచి చంద్రబాబుకు బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో పసుపు జెండా ఎగరేసి సత్తా చాటుతామన్నారు. . నియోజకవర్గంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి,గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అరాచకానికి చరమగీతం పాడుతానని అరవింద బాబు అన్నారు.

వరికపూడిశెలను ఏడాదిలో పూర్తి చేస్తా

ప్రజాశక్తి-మాచర్ల

మాచర్ల నియోజకవర్గంలో తాగు,సాగు నీటి సమస్య పరిష్కారానికి పక్కా ప్రణాళికతో పని చేస్తానని, ఏడాదిలో వరికపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తానని బిజెపి, జనసేన, తెలుగు దేశం పార్టీల కూటమికి చెందిన నర్సరావుపేట ఎంపి అభ్యర్థి లావు శ్రీక్రిష్ణదేవరాయులు అన్నారు. బుధవారం అసెంబ్లీ అభ్యర్ధి జూలకంటి బ్రహ్మారెడ్డి నామినేషన్ సందర్భంగా టిడిపి భారీ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా శ్రీక్రిష్ణదేవరాయులు మాట్లాడుతూ గత ఐదేళ్లలో నర్సరావుపేట ఎంపిగా అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వరికపూడిశెల ప్రాజెక్ట్‌కు అవసరమైన అన్ని అనుమతులు తీసుకొచ్చినట్లు వివరించారు.గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ తనను గెలిపిస్తే ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. మండాది రహదారిలోని ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర నుండి ప్రారంభించిన ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. ర్యాలీ అనంతరం జూలకంటి బ్రహ్మారెడ్డి, ఆయన సతీమణి శోభారాణి నామినేషన్ పత్రాలను ఆర్ఓ శ్యామ్‌ప్రసాద్‌కు అందజేశారు. కార్యక్రమంలో దేశం పార్టీ సీనియర్ నాయకులు జివి రెడ్డి, చిరుమామిళ్ళ మధుబాబు, కుర్రి శివారెడ్డి, కంభంపాటి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

'అరాచకం కావాలో అభివృద్ధి కావాలో ఆలోచించాలి'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్రం లో అభివద్ధి ప్రభుత్వం కావాలో అరాచక పాలన కావాలో ప్రజలే ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని 31 వ వార్డులో కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కన్నా మాట్లాడుతూ జగన్ చెప్పే బూటకపు మాటలు అసత్యపు ప్రసంగాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు.

మంచిని అడ్డుకునే వారిక గుణపాఠం చెప్పాలి

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

ప్రజాశక్తి-వినుకొండ

ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలోని నూజండ్ల మండలంలో బుధవారం వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల సహకారంతో అనేక అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తుంటే ప్రతిపక్షం అడుగడుగునా అడ్డుకునేందుకు చేసిందని అటువంటి వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. రైతు రుణమాఫీ పేరుతో మోసం చేశారని, రానున్న ఎన్నికల్లో నెరవేర్చని అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

మోదీ పాలనలో దేశం ప్రమాదంలో పడింది

- బిజెపి కుట్రలను ప్రజల్లోకి తిసుకెళ్ళాలి
- షర్మిల సభను విజయవంతం చేయండి
- సన్నాహక సభలో ఇండియా వేదిక నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు గద్దె చలమయ్య

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

ప్రధాని మోదీ పదేళ్ల పాలనలో దేశం ప్రమాదంలో పడిందని, బిజెపి నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే ప్రజలు త్యాగాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు, నాయకులు గద్దె చలమయ్య అన్నారు. ఈ నెల 25న కాంగ్రెస్ పార్టి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రానున్న నేపథ్యంలోనిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సత్తెనపల్లిలోని కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సభకు ఇండియా వేదిక తరపున పోటీ చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి చుక్కా చంద్రపాల్ అధ్యక్షత వహించారు. అనంతరం చలమయ్య మాట్లాడుతూ మీడియాను మోదీ తన కబంధ హస్తాల్లో పెటుకున్నారని, తన ప్రజా వ్యతిరేక పాలనను ప్రశ్నించిన మీడియా పై చట్ట వ్యతిరేక దాడులు చేయిస్తూ దాని గొంతు నొక్కేశారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితిలో మనం రాష్టంలో, దేశంలో జరుగుతున్న విపత్కర పరిస్థితుల గురించి వివరించేందుకు ప్రజలను నేరుగా కలవాలని, బిజెపి కుట్రలను ప్రజ ల్లోకి తిసుకెళ్ళాలని చెప్పారు. బీజేపీ మళ్లీ అధికారంలోకొస్తే ప్రశ్నించే గొంతులు మూగపోతాయని అన్నారు. ఏ రాష్టంలో అయితే ఓడిపోతామని మోదీ భావిస్తారో ఆ రాష్టంలో ఈడి దాడులు నిర్వహించి జైళ్లల్లో పెడుతున్నారని, అందులో భాగమే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అక్రమ అరెస్టు అని గుర్తుచేశారు. మోడీకి ఒక పక్క ఓటమి భయం ఉన్నప్పటికీ దాన్ని కప్పి పుచ్చుకునేందుకు 400 సీట్లు వస్తా యని ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ఇండియా వేదిక ప్రధానంగా పాంచ్ న్యాయం అనే సూత్రాలతో ప్రజల్లోకి వెళుతోందని, అందులో సామాజిక న్యాయం , కిసాన్ న్యాయం , కార్మిక న్యాయం , యువ న్యాయంతో పాటు ఎపికి ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కుకు అభివృద్ధికి ప్రత్యేక నిధులు , విభజన నిధులు ఇలా ప్రజా అభివృద్దే లక్ష్యంగా ప్రజల్లోకి వెళుతున్నట్లు చెప్పారు. .ప్రజల నుండి ప్రజలను వేరు చేసే ప్రమాదకర సిఐఐ, ఎన్ఆర్‌సి లాంటి చట్టాలను తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తు న్నారని, ఇటువంటి ప్రమాదకర పరిస్థితి నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే ఇం డియా వేదికను ప్రజలు గెలిపించు కోవా లని అన్నారు. గురువారం జరగనున్న షర్మిల సభ విజయవంతానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. అనంతరం నర్సరావుపేట ఎంపి అభ్యర్థి గరికపాటి అలెగ్జాండర్ సుధాకర్, చిలకలూరిపేట ఇండియా కూటమి అభ్యర్థి ఎం.రాధాకృష్ణ , పెదకూరపాడు అభ్యర్థి పమిడి సుధాకర్ లు మాట్లాడుతూ దేశంలో ఆరాచక పాలన సాగిస్తున్న కేంద్రంలో బిజెపి, దానిని బలపరుస్తున్న టిడిపి, జనసేన, వైసిపీలను ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అదేవిదంగా గురువారం మొదటిసారిగా పట్టణానికి వస్తున్న షర్మిల సభకు నియోజకవర్గంలోని ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సిపిఐ నాయకులు ఇర్మియా మాట్లాడుతూ ఇండియా వేదిక అధికారంలోకి రావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, సిపిఎం ముప్పాళ్ళ మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ , పట్టణ కమిటీ సభ్యులు అనుముల వీరబ్రహ్మం , సూర్యప్రకాశరావు, సిపిఐ నాయకులు యిర్మియా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు డి .జ్ఞాన్ రాజ్ పాల్, పిసిసి నాయకులు ఎం. వేదాద్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాంద్ బాషా పాల్గొన్నారు .

జీవి నామినేషన్.. జనసంద్రమైన వినుకొండ

ప్రజాశక్తి-వినుకొండ

వినకొండ అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా జీవి ఆంజనేయులు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి టిడిపి జనసేన బిజెపినాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా పాల్గొన్నారు. వినుకొండ నుండి మూడవసారి అభ్యర్థిగా జీవి ఆంజనేయులు నామినేషన్ వేశారు. మాజీ మంత్రి, సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు కె నాగ శ్రీను, నిశంకర శ్రీనివాసరావు, బిజెపి నాయకులు మేడం రమేష్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక కారంపూడి రోడ్డులోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని జీవి ఆంజనేయులు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి సుబ్బారావుకు అందజేశారు. జీవి ఆంజనేయులుతో పాటు ఆయన భార్య గోనుగుంట్ల లీలావతి, కుమారుడు గోనుగుంట్ల హరీష్ బాబు వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులుగా నామినేషన్ వేశారు.వినుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి వచ్చిన కార్యకర్తలు, నాయకులు,అభిమానులతో వినుకొండ జన సంద్రంగా మారింది. నామినేషన్ సందర్భంగా కరెంట్ ఆఫీస్ వద్ద నుండి నిర్వహించిన ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్ శివయ్య స్తూపం సెంటర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుంది.

స్థానిక శివయ్య స్తూపం సెంటర్లో అభ్యర్థి జీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావులు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వల్ల బ్రహ్మ నాయుడుని రానున్న ఎన్నికల్లో ఓడించి సాగనంపతామని అన్నారు. ఐదేళ్ల అధికారంలో బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండ పట్టణం చుట్టూ, కొండ చుట్టూ ఆశ్రమం సమకూర్చుకొని అభివద్ధిని మర్చి పోయారన్నారు.

అనారోగ్యంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కోట వెంకటేశ్వర్లు మృతదేహానికి నివాళులర్పిస్తున్న భవన నిర్మాణ కార్మికులు, తాపీ వర్కర్స్ యూనియన్

సత్తెనపల్లి పట్టణానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కోట వెంకటేశ్వర్లు (75) అనారోగ్యంతో మృతి చెందారు. పట్టణంలోని 19వ వార్డుకు చెందిన తాపీ మేస్త్రి కోట వెంకటేశ్వర్లు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందారు. వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సత్తెనపల్లిలోని ఆయన స్వగృహానికి తరలించారు. భవన నిర్మాణ కార్మికులు, సత్తెనపల్లి తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వెంకటేశ్వర్లు అంత్యక్రియలు బుధవారం తన స్వగృహంలో జరిగినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించిన వారిలో పల్నాడు భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) పల్నాడు జిల్లా అధ్య క్షులు అవ్వారు ప్రసాదరావు, సత్తెనపల్లి తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.మహేష్, ఆదినారాయణ, ఉపాధ్యక్షులు సుభాని, సహాయ కార్యదర్శి వాసి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.కాగా, వెంకటేశ్వ ర్లుకు ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె. పెద్ద కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.

హ్యాట్రిక్ ఖాయం

నామినేషన్ అనంతరం డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో 3వ సారి వైసిపి జెండా ఎగురవేసి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని నామినేషన్ సందర్భంగా నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన వైసిపి శ్రేణులు నిరూపించారని నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం పార్లమెంట్ అబ్యర్దిగా పి.అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందర్భంగా వైసిపి శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మేని ఫెస్టో విడుదల చేసిన తరువాత వైసిపి గ్రాఫ్ మరింతగా పెరుగుతుందన్నారు.

నారాయణ ఈ టెక్నో స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థులకు చిన్నతనం నుండే నైతిక విలువలు, క్రమశిక్షణ, చదువు పట్ల శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లి దండ్రులు తీసుకోవాలని నారాయణ ఈ టెక్నో స్కూల్స్ పల్నాడు జోన్ ఎజిఎం వై.లక్ష్మణరెడ్డి సూచించారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట రామిరెడ్డిపేటలో గల నారాయణ ఈ టెక్నో స్కూల్ లో బుధవారం గ్రాడ్యు యేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 5 వ తరగతి పూర్తి చేసుకొని 6 వ తరగతిలో ప్రవేశిస్తున్న ప్రాథమిక విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పట్టాలు, మెడల్స్ అందజేసి సత్కరించారు. జోనల్ కో - ఆర్డినేటర్ గౌస్య బేగం, ఉపాధ్యాయులు సరోజిని, దివ్య,సుమతి, అబిదా, ఏఓ తిరుపతిరావు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో అంతర్జాతీయ స్థాయి ఆంగ్ల బోధన

రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్

మాట్లాడుతున్న పోలా భాస్కర్

ప్రజాశక్తి-గుంటూరు :అంతర్జాతీయంగా విద్యా బోధనలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆంగ్ల మాధ్యమంలో అత్యున్నత ప్రమాణాల బోధన ద్వారా విద్యార్థులకు దేశవిదేశాలలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగావకాశాలు పొందే విధంగా బోధనలో మార్పులు తీసుకొస్తున్నట్లు రాష్ట్ర కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సాంబశివపేట ప్రభుత్వ మహిళా కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులకు 'ఎంపవరింగ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ త్రూ యాక్టివిటీ బేస్డ్ మెథడ్స్, ఓరియంటేషన్ వర్క్‌షాప్ ఆన్ యూజింగ్ స్కిల్ కోర్స్ బుక్ ఇంగ్లీష్ ప్రో-1' అంశంపై ఒకరోజు రాష్ట్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో నూతన విద్యా ప్రణాళిక అమలవుతున్న నేపథ్యంలో కళాశాలలో ఆంగ్ల బోధనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. దేశంలోనే ప్రథమంగా కళాశాల విద్యాశాఖ ద్వారా నిష్ణాతులైన అధ్యాపకులచే మూడు, నాలుగు సెమిస్టర్‌లకు సంబంధించిన వర్క్‌బుక్స్ తయారు చేసుకున్నా మన్నారు. అవసరమైతే టోఫెల్, ఇప్లూ, కేంబ్రిడ్జ్ వంటి సంస్థల సహ కారం తీసుకుంటామన్నారు. తద్వారా విద్యార్థులు ఆంగ్ల మాధ్యంపై పూర్తిస్థాయి పట్టు సాధిస్తూ సొంతగా కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరు చుకుం టూ సమగ్ర విద్యార్థులుగా తమను తాము తీర్చిదిద్దు కుంటూ బిఎస్ఆర్‌బిఆర్ఆర్‌బి, ఏపీపీఎస్‌ఎస్సి గ్రూప్ 2, 3లతోపాటు, మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు పొందే అవకాశాలు హెచ్చుగా ఉంటాయని చెప్పారు.కమిషనరేట్ ఆఫ్ కాలేజ్ ఎడ్యుకేషన్ ఓఎస్డి డాక్టర్ కోగంటి విజయబాబు రాసిన 'ప్రజెంటేషన్ ఆన్ స్టూడెంట్స్ వర్క్ బుక్ ' ప్రభుత్వ మహిళా కళాశాల ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ కె.పద్మజ రాసిన 'ప్రజంటేషన్ ఆన్ టీచర్స్ మాన్యువల్' పుస్తకాలను కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ ఆవిష్కరించారు. పుస్తకాలను డాక్టర్ మణికుమార్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ వి.ఎస్.ఆర్.మూర్తి, డాక్టర్ ఫరీదాబేగం, డాక్టర్ మోహన్ వల్లి సమీక్షించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఆర్.జోత్స్నకుమారి మాట్లాడుతూ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత 284 మంది ఆంగ్ల మాధ్యమ అధ్యాపకుల కార్యశాల తమ కళాశాలలో నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కమిషనరేట్ కార్యాలయం అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ తులసి మస్తానమ్మ, ఆర్జెడి డాక్టర్ కళావతి, అకడమిక్ ఆఫీసర్ డాక్టర్ ఈ.వరప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారాలు నిర్వహిస్తున్న జంజనం కోటేశ్వరరావు

ఎఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జంజనం కోటేశ్వరరావు ప్రచారం

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గం నుండి ఏ ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పోటీలో ఉన్న జంజనం కోటేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మంగళగిరి నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జె కే ఆర్ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలందరికీ అమరావతి రాజధాని ప్రాంతంలో వెయ్యి గజాల చొప్పున ఇల్లు స్థలాలు కేటాయిస్తామన్నారు. నిరుద్యోగ యువకులకు ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు కల్పించటం జరుగుతుందన్నారు. వైసిపి, టిడిపి ప్రభుత్వాల పాలను చూసిన ప్రజలు మోసపోయారన్నారు. నాకు ఒక అవకాశం ఇచ్చి రబ్బర్ స్టాంపు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన టర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వేసవిలో పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రేష్మ

ప్రజాశక్తి- పొన్నూరు

వేసవిలో పిల్లల పట్ల తల్లులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని పొన్నూరు ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ షేక్ రేష్మ తెలిపారు. పిల్లలను ఎండలో బయటకు తిప్పకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పిల్లలకు కాటన్ లైట్ కలర్ దుస్తులు ధరింప చేయాలని సూచించారు. బయటకు తీసుకువెళ్లే సమయంలో తలకు టోపీ, కళ్ళజోడుతో వెళ్లాలని తెలిపారు. తరచుగా తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ తాగించాలన్నారు. తప్పనిసరిగా రెండు పూటలా స్నానం చేయించాలని ఆమె కోరారు. వారికి కుండలోని నీరు మాత్రమే తాగించాలని తెలిపారు. ఫ్రిజ్ లోని చల్లటి నీటిని వాడకూడదన్నారు. పిల్లలకు ఆహారంతో పాటు, పరిశుభ్రమైన పండ్లు తినిపించాలన్నారు. వేసవిలో పిల్లల ఆరోగ్యం విషయంలో పాటించాలని డాక్టర్ రేష్మ తెలియజేశారు.

టీడీపీ సీనియర్ నాయకులు వల్లభనేని సాయి ప్రసాద్ కన్నుమూత

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి టీడీపీ సీనియర్ నాయకులు, మంగళగిరి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని సాయి ప్రసాద్ బుధవారం మృతి చెందారు. సాయి ప్రసాద్‌కు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. గత కొంతకాలం గా అనారోగ్యం తో బాధ పడుతూ కన్నుమూశారు. సాయి ప్రసాద్ భౌతికకాయంపై పలువురు టిడిపి నాయకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని లోని రాయపూడి సీడ్ యాక్సెస్ రహదారి పక్కన గుడ్ న్యూస్ ప్రేపుల్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ, పల్లెకొన ఆధ్వర్యంలో బుధవారం సంస్థ జనరల్ సెక్రటరీ కె బసవపునయ్య చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తుళ్లూరు ట్రాఫిక్ ఎస్ఐ కె లేఖ ప్రియాంక చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రయాణికులకు మజ్జిగ, మంచినీళ్లు అందించారు. స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పి సాల్మన్ రాజు సహకారంతో గుంటూరు,బాపట్ల జిల్లాలో పలుచోట్ల ప్రజల దాహార్తి తీర్చడానికి గుడ్ న్యూస్ ప్రేపుల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని బసవ పున్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పాస్టర్ సిహెచ్ సువర్ణమ్మ సకల జనుల కోసం ప్రార్థన చేశారు.

చలివేంద్రం ను ప్రారంభిస్తున్న ట్రాఫిక్ సిఐ లేఖా ప్రియాంక

మంగళగిరిలో 19 నామినేషన్‌లు దాఖలు

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి బుధవారం 11 మంది అభ్యర్థులు 19 నామినేషన్లు దాఖలు చేసినట్లుగా మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. మొత్తంగా 37 మంది అభ్యర్థులు 57 నామినేషన్ దాఖలు చేసినట్లుగా తెలిపారు. గురు వారంతో నామినేషన్ల ఘట్టం పూర్తి అవుతుందని తెలిపారు.

తెనాలిలో ఐదు...

ప్రజాశక్తి తెనాలి :సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల పర్వంలో బుధవారం ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి ప్రఖర్ జైన్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం ప్రధాన పార్టీలైన వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, టిడిపి జనసేన బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, ఇండిపెండెంట్లు గా తుమ్మపాల నరేంద్ర, షేక్ జానీ భాషా, తెలుగు జనతా పార్టీ నుంచి కొండూరు నాగరాజు నామినేషన్లు దాఖలు చేశారు.

పొన్నూరులో ..

ప్రజాశక్తి -పొన్నూరు : రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఐదు నామినేషన్లు దాఖలు చేశారని 88-పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఏ లక్ష్మీకుమారి తెలిపారు. టిడిపి నుండి ధూళిపాళ్ల నరేంద్ర, టిడిపి, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షేక్ మస్తాన్ వలి, వైసిపి నుండి అంబటి మురళీకృష్ణ, జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థిగా సాంబ శివరావు నామినేషన్లు దాఖలు చేశారని ఆమె తెలియ జేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ సూర్యనారాయణ సింగ్, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ ఫణి కుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, ఆర్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో..

ప్రజాశక్తి - తాడికొండ : తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికలకు బుధవారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయి. తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ తరపున మెండెం మరియదాసు, స్వతంత్ర అభ్యర్థులుగా తెనాలి కాంతి సుమన్ బాబు, మేకతోటి హర్షిత్ తమ నామినేషన్లను రిటర్నింగ్ అధికారి ఎం గంగరాజుకు అందచేశారు.

ప్రాంగణ ఎంపికల్లో నిర్మల ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

మంగళగిరి రూరల్ :మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామంలోని నిర్మల ఫార్మసీ కళాశాల నందు జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో నిర్మల ఫార్మసీ విద్యార్థులు ప్రతిభను చాటారు. ప్రాంగణ ఎంపికల్లో ఈక్విటీ సొల్యూషన్స్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా 120 మంది విద్యార్థులు హాజరయ్యా రని 27 మంది విద్యార్థులు ఎంపిక చేశారని చెప్పారు. వారికి వార్షిక వేదం 4.8 లక్షలు చొప్పున జీతభత్యాలు అందించనున్నారని ప్రిన్సిపాల్ పాముల రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ శంకుల కామేశ్వరరావు, సమన్వయకర్తలు సుధీర్, జోజి బాబు, ప్రాతూరి అశోక్ కుమార్, శ్రీహరి, విజయ్ కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

విజయ హెల్త్‌కేర్ ట్రస్ట్ అన్నదానం

ప్రజాశక్తి-తాడేపల్లి :విజయ హెల్త్ కేర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మున్నంగి సిరి పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లిలోని సాయిబాబా గుడి సమీపంలో నివాసం ఉంటున్న సంచార పేదలు 150 మందికి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకురాలు కాగితాల స్వాతిగౌడ్ మాట్లాడుతూ పరదాలు కట్టుకుని వాటినే ఇళ్లుగా భావించి విష కీటకాల మధ్యన జీవిస్తున్న పేదలకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్, ఎం.ప్రమీల, పానకాలు, త్రిలోచన, సుస్మిత, ఎన్.కీర్తన తదితరులు పాల్గొన్నారు.

25వ వార్డులో లావణ్య ప్రచారం

ప్రజాశక్తి మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మురుగుడు లావణ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మంగళగిరి టౌన్ 25వ వార్డు లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల , ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఐదేళ్ల విధ్వంస పాలన : ధూళిపాళ్ల

ప్రజాశక్తి - పొన్నూరు

త్వరలో జరిగే ఎన్నికల సునామీలో వైసీపీ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని పొన్నూరు టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ధ్వజమెత్తారు. బుధవారం నామినేషన్ వేసిన నరేంద్ర కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి పాలన అంతం కావాలని తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో విధ్వంసం దోపిడీ చూసాం అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని ఎలా దోపిడీ చేశారో ఆయన్ని చూసి ఇక్కడున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అడ్డగోలుగా ఈ నియోజకవర్గంలో ప్రజల సొమ్ము దోపిడీ చేశాడని ఆరోపించారు. ఇటీవల పొన్నూరు సెంటర్లో ఛార్జ్ షీట్ పెట్టి అడ్డగోలుగా మద్యం, గ్రావెల్లో 2,560 కోట్ల రూపాయలు దోపిడీ దోపిడీకి పాల్పడ్డాడని నరేంద్ర కుమార్ విమర్శించారు. దోపిడి పాలనకు సమిష్టిగా మనమందరం కలిసి అంతం పలుకుదాం అని ఆయన పిలుపునిచ్చారు.

దుర్గాప్రసాద్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పట్టణ రంగస్థలం కళాకారుల సంఘం

దుర్గాప్రసాద్ విగ్రహానికి ఘన నివాళి

ప్రజాశక్తి తెనాలి

సామాజిక, సాంస్కృతిక, సాహితి రంగంలో నాగళ్ళ వెంకట దుర్గాప్రసాద్ అందించిన సేవలు చిరస్మరణీయమని పట్టణ రంగస్థలం కళాకారుల సంఘం బృందం పేర్కొంది. దుర్గా ప్రసాద్ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షునిగా పనిచేసిన దుర్గాప్రసాద్ కళాకారుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. కళా రంగాన్ని, కళాకారులను ప్రోత్సహించే వారిని చెప్పారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి గరికపాటి సుబ్బారావు, ప్రజ్వలిత సంస్థ సభ్యులు కొండముది రమేష్, దేవి శెట్టి కష్ణారావు, కనపర్తి బాబురావు, కె మధు, ఆర్ అండ్ బి రాజు, చందు, సూర్య, యోహాను, వి రామరాజు, డి అప్పయ్య, సిహెచ్ సీతారామయ్య, జి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

నేడు, రేపు యూపీహెచ్‌సిలో ఉచిత కిడ్నీ పరీక్షలు

ప్రజాశక్తి మంగళగిరి :మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరా నగర్ యూపీహెచ్సీలో ఈనెల 25, 26 తేదీలలో ఉచితంగా కిడ్నీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సుమారు. ఐదు సంవత్సరాల నుంచి దీర్ఘకాలికంగా బీపీ, షుగర్ లతో బాధపడే వారికి, కిడ్నీ సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు, గుండెకు స్టంట్ వేయించుకున్న వారు కూడా ప్రస్తుతం వాడుతున్న మందులతో హెల్త్ సెంటర్ కి వచ్చి కిడ్నీ పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. ఉదయం 9 గంటల నుంచి నాలుగు గంటల వరకు పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష విజ్ఞప్తి చేశారు.

మంగళగిరి ఎన్నికల పరిశీలకులుగా నీరజ్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులుగా భారత ఎన్నికల సంఘం నీరజ్‌కుమార్‌ను పరిశీలకులుగా నియమితులయ్యారు. బుధవారం నీరజ్ కుమార్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అదికారి కార్యాలయాన్ని సందర్శించారు. అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు, ఓటర్లకు ఎన్నికల పరిశీలకులు నీరజ్‌కుమార్ 9154882127 అందుబాటులో ఉంటారని అధికారులు తెలిపారు.

జడ్‌పి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

సాహితి

ఎం.ఉదయ్

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని కళ్లం వెంకటరెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో తమ సత్తా చాటారని హైస్కూల్ ప్రధానో పాధ్యా యులు భీమిరెడ్డి తాతిరెడ్డి తెలిపారు. మొత్తం 143 మంది విద్యార్థులు హాజరు కాగా 120 మంది విద్యార్థులు 84 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. తమ పాఠశాలకు చెందిన సాహితి 567 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచారని చెప్పారు. 532 మార్కులతో ఎం.ఉదయ్ రెండో స్థానం సాధించినట్లు తెలిపారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు కూడా సత్తా చాటుతాయ నడానికి నిదర్శనం ఈ ఫలితాలేనని అన్నారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రు లకు ఆయన అభినందనలు తెలిపారు. మిగతా 23 మంది విద్యార్థులను కూడా సప్లిమెంటరీలో ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేస్తామని అన్నారు.

ఎస్ రోహిత్

టి గీతా మౌనిక

బి సుష్మ

కె అభిష

రవీంద్రభారతిలో 99 శాతం ఉత్తీర్ణత

లలిత నాగశ్రీ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని మున్సిపల్ జోనల్ కార్యాలయం సమీపంలోని రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థులు 99 శాతం ఫస్ట్ క్లాస్ సాధించి చరిత్ర సృష్టించారని స్కూల్ ప్రిన్సిపల్ ఎస్‌కె ఖమ్మర్ హుస్సేన్ తెలిపారు. తమ పాఠశాలలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నూటికి నూరు శాతం విజయం సాధించినట్లు చెప్పారు. తమ పాఠశాలకు చెందిన ఎస్.రోహిత్ 559 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచాడని, తరువాత స్థానాల్లో టి.గీతామౌనిక 537, బి.సుష్మ 512, కె.అభిష 505, లలిత నాగశ్రీ 503 మార్కులు సాధించారని తెలిపారు. అత్యుత్తమ క్రమశిక్షణ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, స్పోకెన్ ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ, ఉచిత స్టడీ తరగతులు వల్ల ఈ ఫలితాలు సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. జూన్ 12 నుంచి పాఠశాల పున:ప్రారంభం అవుతుందని, అడ్మిషన్లు జరుగుతున్నాయని, పాఠశాలకు బస్సు సౌకర్యం ఉందని చెప్పారు.

రాయల్ జయకేతనం

సుల్తాన

తస్లీం

బి శ్రావ్య

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని నులకపేట రాయల్ హైస్కూల్ విద్యార్థులు రాయల్‌గా విజయకేతనం ఎగురవేశారని ప్రధానో పాధ్యా యులు ఆజాద్ తెలిపారు. 64 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 62 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యా యులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు అభినంద నలు తెలిపారు. సామాజిక సేవా దృష్టితో తమ పాఠశాలలో విద్యా విధానం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులు, క్రమశిక్షణతో కూడిన బోధన వల్లే రాయల్ హైస్కూల్ విద్యార్థులు విజయపరంపర కొనసాగిస్తున్నారని తెలిపారు. 587 మార్కులతో సుల్తాన్ పాఠశాల టాపర్‌గా నిలిచారని చెప్పారు. 575 మార్కులతో తస్లిం, 570 మార్కులు బి.శ్రావ్య సాధించారని చెప్పారు. డిజిటల్ ల్యాబ్ తమ ప్రత్యేకతని, పట్టణంలోని అన్ని ప్రాంతాల నుంచి బస్సు సౌకర్యం ఉందని, అడ్మిషన్లు జరుగుతు న్నాయని ఆజాద్ తెలిపారు.

పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేసిన ప్రధాన పార్టీలు

నామినేషన్ దాఖలు చేస్తున్న శివకుమార్

నామినేషన్ పత్రాలు ఆర్వోకు సమర్పిస్తున్న మనోహర్

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ ఘట్టం తారాస్థాయికి చేరింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు బుధవారం పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వైసిపి నుంచి, టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా నాదెండ్ల మనోహర్ నామినేషన్ దాఖలు చేశారు. తొలుత బోస్‌రోడ్డులోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయానికి చేరుకున్న శివకుమార్ అక్కడ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అక్కడి నుంచి ర్యాలీగా బోస్‌రోడ్డు, టౌన్‌చర్చి మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని రిటర్నింగ్ అధికారి ప్రఖర్ జైన్‌కు నామినేషన్ సమర్పించారు. కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఐతానగర్ కూడలి నుంచి ర్యాలీగా రజకచెరువు, గాంధీచౌక్, శివాజి చౌక్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని నామినేషన్ సమర్పించారు. ఇరు పార్టీల తరఫున నామినేషన్ ఘట్టంలో అభిమానులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

డిఎన్ఎల మధ్యపోటీ : అన్నాబత్తుని

ఈ సందర్భంగా అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఎన్టీఆర్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేసిన తన తండ్రి అన్నాబత్తుని సత్యనారాయణ టిడిపిలో ఎంతో విశ్వసనీయతతో పనిచేశారన్నారు. ఆయన తనయుడిగా అదే విశ్వసనీయతతో తాను వైసిపి నుంచి మూడో సారి పోటీచేస్తున్నట్లు చెప్పారు. అయితే అందుకు భిన్నంగా అదే ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన నాదెండ్ల భాస్కరరావు తనయుడు మనోహర్ ఇప్పుడు జనసేన పార్టీని మరో పార్టీకి తాకట్టుపెట్టి ఆ పార్టీకి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. విశ్వసనీయతతో కూడిన డిఎన్ఏకు, వెన్నుపోటుతో కూడిన డిఎన్ఏకు మధ్య జరుగుతున్న యుద్ధమని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో శివకుమార్ సతీమణి అన్నాబత్తుని పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక ఉన్నారు.

విలువలకు పట్టం కట్టాలి : నాదెండ్ల

రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం మనోహర్ మీడియాతో మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయాలకు ప్రజలు పట్టం కట్టాలన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్నింటా దిగజార్చారన్నారు. రాష్ట్ర అభివృద్ధి, యువత భవిష్యత్ కోసమే కూటమి కృత నిచ్చయంతో పనిచేస్తుం దన్నారు. మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థి మనోహర్ గెలుపు తథ్యమన్నారు. జగన్ అడ్డగోలు పోకడ, అవినీతి పాలన, దాడులు, దౌర్జన్యాలకు ప్రతిగా నిశ్శబ్ద విప్లవం కొనసాగుతోందని, పేదవాడిని మరింత పేదవాడిగా దిగజార్జిన వైసిపికి గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో మనోహర్ సతీమణి డాక్టర్ మనోహరం, కె.వాసుదేవనాయుడు, హరిదాసు గౌరిశంకర్, ఎస్.మురళీధర్, కె.నాగేశ్వరరావు, టి.శ్రీనివాసరావు. కె.శివశంకరరావు పాల్గొన్నారు.

పొన్నూరులో ధూళిపాళ్ల నరేంద్ర నామినేషన్

ధూళిపాళ్ల నామినేషన్

ప్రజాశక్తి - పొన్నూరు : పొన్నూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అసెంబ్లీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నామినేషన్ బుధవారం అట్టహాసంగా జరిగింది. ఆయన స్వగ్రామమైన చింతలపూడి నుంచి నరేంద్ర కుమార్ తండ్రి అయిన ధూళిపాళ్ల వీరయ్య చౌదరి చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం ఎన్నికల ప్రచార రథం పై నరేంద్ర, ఆయన సతీమణి జ్యోతిర్మయి కూటమి నాయకులు అభిమానులు కోలాహలంగా ఆర్వో కార్యాలయానికి తరలివెళ్లారు. పొన్నూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కుటుంబ సభ్యులు, కూటమి నాయకుల సమక్షంలో ధూళిపాళ్ళ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీ కుమారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా తనతో పాటు తన కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలతో పాటు కేసుల వివరాలను కూడా అందులో పొందుపరిచారు. కార్యక్రమంలో జనసేన పొన్నూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వడ్రాణం మార్కండేయ బాబు, మాజీ శాసన సభ్యులు రావి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో కొరివి వినయ్‌కుమార్ నామినేషన్

నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కొరివి వినయ్ కుమార్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : ఇండియా వేదిక బలపరచిన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా కొరివి వినయ్ కుమార్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా ప్రత్తిపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కార్యకర్తలతో ర్యాలీగా తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే ఇండియా వేదిక అభ్యర్థులు అధికారంలోకి రావాలన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజక అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

విజ్ఞాన్స్‌తో రోబోకప్లర్ అవగాహన ఒప్పందం

ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న విజ్ఞాన్, రోబోకప్లర్ ప్రతినిధులు

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీతో వైజాగ్‌లోని రోబోకప్లర్ ప్రైవేట్ లిమిటెడ్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోబోకప్లర్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో ప్రవీణ్ మల్లాతో వర్సిటీ వీసీ నాగభూషణ్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ మాట్లాడుతూ తమ యూనివర్సిటీలోని బీటెక్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో అడ్వాన్స్‌డ్ రోబోటిక్స్ లేబొరేటరీతో మాన్యు ఫ్యాక్చరింగ్ హబ్‌ను ఏర్పాటు చేసేందుకు భారతదేశపు ప్రీమియర్ ఆండ్రో హ్యూమనాయిడ్ రోబోటిక్ కంపెనీ రోబోకప్లర్‌తో సంచలనాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకు న్నామన్నారు. ఈ అవగాహన ఒప్పందం వల్ల రోబోటిక్స్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి యూనివర్సిటీ సిద్ధంగా ఉందన్నారు. విద్యార్థులతో పాటు పరిశోధనా అధ్యాపకులు రోబోట్‌లను రూపొందించడం, వాటిని అభివద్ధి చేయడం మాత్రమే కాకుండా వాటిని వాణిజ్యీకరణ కోసం మార్కెట్‌లోకి తీసుకెళ్లే అద్భుతమైన అవకాశం వస్తుందన్నారు. ఇండస్ట్రీ అవసరాలను దష్టిలో ఉంచుకుని ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు మా విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రాక్టికల్‌గా అనుభవా లను అందిస్తామన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.ఎస్. రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

సిద్ధార్థను అభినందిస్తున అంజయ్య తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

పదో తరగతి ఫలితాల్లో గుంటూరు శ్రీచైతన్య స్కూల్, లక్ష్మీపురం బ్రాంచ్ నుండి కె.సిద్ధార్థ 590 మార్కులు, శ్యామలానగర్ బ్రాంచ్ నుండి పి.గీతాంజలి 588, అఫ్జల్ 587 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య ఏజిఎం డాక్టర్ నూతలపాటి అంజయ్య విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో ప్రిన్సిపాల్స్ యం.వినీత, కె.అరుణ, కోఆర్డినేటర్ ఎఎస్ఎన్ మూర్తి, డీన్‌లు హరిబాబు, శివప్రసాద్ పాల్గొన్నారు.

మలేరియా నివారణకు అందరూ సహకరించాలి

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి-గుంటూరు: మలేరియా నివారణకు ప్రజలు అందరూ సహకరించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి కోరారు. ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా బుధవారం డిఎంహెచ్ఒ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది మలేరియా దినోత్సవం థీమ్ 'ప్రపంచ వ్యాప్తంగా మలేరియా సమానత్వం కోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేద్దాం' అని అన్నారు. ప్రజలు మలేరియా నివారణకు తమ వంతుగా కృషి చేయాలని కోరారు. ఉదయం 6-7 మధ్య, సాయంత్రం 4- గంటల మధ్య ఇంటి తలుపులు మూసి ఉంచితో దోమలు ఇంట్లోకి రాకుండా ఉంటాయన్నారు. దోమల నియంత్రణకు వేపాకు పొగ వేయవచ్చన్నారు. ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఏడు రోజుల్లో దోమ లార్వా దోమగా మారుతుందని, కావున ఆ లార్వా దోమగా మారే ప్రక్రియను అరికట్టడానికి ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని సూచించారు. డ్రైడే రోజు నీటి తొట్టెలలో నీరు శుభ్రంగా తొలగించి ఆరబెట్టుకోవాలని సూచించారు. ఆరోగ్య కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పిస్తారన్నారు. 2027 నాటికి '0' కేసులు లక్ష్యంగా అందరూ కృషి చేయాలన్నారు. గురువారం ఉదయం 8.30గంటలకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అలాగే ప్రజలు వేసవిలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య గర్భిణులు, పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లకుండా చూడాలని కోరారు. సమావేశంలో జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయనన్, ఏఎంఒ రాజునాయక్, ఎంపిహెచ్ఇఒ గణేష్, డెమో జయప్రసాద్, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.